


సేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 18 జూన్ 2025 పేజీలు 8


## మహిళల జీవితాల్లో..
# వెలుగు నింపడమే లక్ష్యం

- మహబూబ్‌నగర్ ఫస్ట్‌తో ఉపాధికి భరోసా
- రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల మంత్రి డా॥ వాకిటి శ్రీహరి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహిళలల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది అని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖా మంత్రి డా॥వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్వహిస్తున్న మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమమంతో ఎంతో మంది ఉపాధికి భరోసా కల్పిస్తుందని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర మంత్రిగా తొలిసారి మహబూబ్‌నగర్‌కు వాకిటి శ్రీహరి మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సెట్‌విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా గౌరవం అంతా మీ చేతుల్లోనే ఉందని అన్నారు. స్త్రీ శక్తి లేనిది ఏది సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమాన్ని తీసుకుపోవల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పాలమూరు మహిళలు దేనికి

మిగతా 2లో

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం
# విద్యశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది

- దేవరకద్ర నియోజకవర్గంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- పాఠశాలల పున ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణీ
- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి
- రూ : 1.50 కోట్లతో బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ





**కొత్తకోట మేజర్‌న్యూస్:** గత పది సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు దేవరకద్ర నియోజకవర్గంలో విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు దేవరకద్ర శాసనసభ్యులు జిమధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజక వర్గం లోని కొత్తకోట మున్సిపాలిటీలో రూ. 1.50 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో

మిగతా 2లో

# సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, స్లాట్ బుకింగ్ విధానం,పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విభాగాల వారీగా చేపట్టిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది స్లాట్‌లుబుక్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఎంత మేరకు క్లియర్ చేస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతులు, మానవవనరుల అంశాలను వివరణాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే దృక్పథంతో సదరం స్లాట్ల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. అల్పదృష్టి, వినికిడి లోపం తదితర దరఖాస్తులను పూర్తి చేసి వచ్చిన దరఖాస్తుల వివరాలను డిజిటల్‌గా నమోదు చేయాలని సూచించారు. వచ్చే నెలలో మెగా క్యాంప్ నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. ఆయా దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి.టీ స్కాన్ సేవలు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఇందిరా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, వైద్య సిబ్బంది, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# చెంచుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- చెంచుల జీవన శైలిపై పరిశీలన,మహిళా సమైక్య సంఘాలతో సమావేశం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** చెంచుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, అత్యంత పేద కుటుంబాల గుర్తింపు ప్రక్రియ చెంచుల జీవనశైలి పరిశీలన అంశాలపై మహిళా సమైక్య సంఘాలతో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. అణగారిన వర్గాల, పేదల అభ్యున్నతి కోసం పనిచేయాలని సంకల్పించుకోని, నిజమైన పేదవారినే గుర్తించాలని బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సాధికారత మిషన్ సభ్యులు పి ఉషారాణి అన్నారు. బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన

మిగతా 2లో

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాఠశాలలు, వసతిగృహాల ఆహారం తయారీలో నాణ్యత పరిశుభ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం విసీ హాల్లో ఫుడ్ సేఫ్టీ పై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి అధికారు లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది కి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. యాక్షన్ ప్లాన్ తో డీఈవో తగు చర్య లు తీసుకోవాలన్నారు. పిల్లలు సబ్బుతో చేతులు కడుక్కునేనా వారికి అవగాహన కల్పించాల న్నారు. వసతి గృహాలను పర్యవేక్షించి రాత్రి బస చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అధికా రులు తనకి చేసి క్లీన్ అండ్ గ్రీన్ చేయాలని స్కూల్స్ హాస్టల్లో నిర్వహించాలన్నారు. 300 కంప్యూటర్లు అన్ని స్కూళ్లలో అందుబాటులో ఉండాలని డిఈఓ ని ఆదేశం చారు. స్కూల్స్ హాస్టల్లో హాజరు శాతం తెలుసుకు న్నారు. ప్రతినెలా 15 రోజు లకు ఒకసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో ఆర్డీవో రామచందర్, జడ్పీ సీఈవో శైలేష్, డిఇఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు నింపడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తీసిపోరు అని, మీ జీవితాలు తీర్చిదిద్దే వరకు మీ వెంటే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఒక్క మహిళ శిక్షణ పొందితే ఆ కుటుంబం మొత్తం శిక్షణ పొందినట్లే అని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌లో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ విద్యార్థులు ఉపయోగించి మంచి ఫలితాలు సాధించారని, నేను కూడా మన యెన్నం శ్రీనివాస్ రెడ్డి మార్గంలో పయనించి మా మక్తల్ నియోజకవర్గంలో ఉన్న 3718 మంది పదవతరగతి విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా 62 శాతం ఉన్న పాస్ పర్సేంటేజ్ వంద శాతం సాధించామని ఇది యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనతోనే సాధ్యం అయిందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేద్దామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేయడానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని ముఖ్యంగా విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయుటకు అనేక విద్యాసంస్థలను మహబూబ్‌నగర్‌కు తీసుకువస్తున్నారని, పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్, లా కళాశాలతో పాటు ఐఐఐటి కళాశాలను మహబూబ్‌నగర్‌కు తీసుకురావడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్, నవోదయ స్కూల్‌ను మన మహబూబ్‌నగర్‌కు తెచ్చారని ఆమె తెలిపారు. విద్యానిధి ఏర్పాటు చేసి ఎందరినో విద్యాభివృద్ధిలో భాగస్వాములను చేయడం గొప్ప విషయం అని, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందించి తనకు విద్య మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధను చాటారని ఆమె అన్నారు. పయనీర్ కార్యక్రమంద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా ఎప్సెట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఉచిత శిక్షణ తరగతులను ఇప్పించడం ద్వారా పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ అగ్రికల్చర్ మరియు ఫార్మసీ కోర్సుల్లో ఉచితంగా ప్రవేశాలు పొందే అవకాశం కల్పించారని, అలాగే మహిళలకు మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు ద్వారా ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇప్పించడం, ఇంకా మార్కెట్‌లో అవసరమైన నూతన ట్రేడ్ లను పరిచయం చేయాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబాన్ని కాపాడే అజ్ఞాత వీరులు మహిళలు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా అనేక కార్యక్రమాల్లో కేవలం మహిళలను ముందు పెట్టి పథకాలు అమలు చేస్తున్నారని , ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు రోజులకు మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, ఆతర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లు ఏర్పాటు చేసి, దానికి చైర్మన్ లుగా మహిళలనే ఎంపిక చేయడం జరిగిందని, భారత దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పేదవాళ్ళకు గూడు ఇవ్వాలని ఆలోచన చేసి పూరి గుడిసెలో ఉంటున్న వాళ్లకు సొంత ఇంటి కల సాకారం చేసే విధంగా ఇందిరమ్మ ఇండ్లు పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. మహిళలు తయారు చేసే వస్తువులను మయూరి బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం మహబూబ్ నగర్‌లో సేకరించిన 700 సీతాఫలాలు బాక్స్ లను ఐటి కంపెనీలకు పంపించడం జరిగిందని, ఇంకా దానిమీద కసరత్తు చేసి మనమహిళలు ఉత్పత్తిచేసే ప్రతివస్తువు కూడా ఐడెంటిఫై ప్రపంచవ్యాప్తంగా ఏవిధంగా మార్కెటింగ్ చేయవచ్చు అనే విషయంలో ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు కచ్చితంగా ఈ కోర్స్ నేర్చుకున్న తర్వాత వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది అని, కుటుంబానికి మహిళలు అండగా నిలుస్తారని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌ఫస్ట్‌లో ఏ ట్రేడ్‌లో శిక్షణ పొందినకూడా వారు తప్పక జీవితంలో స్థిరపడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్త కోర్సులు ఏవైనా ఉంటే వాటిని మహబూబ్‌నగర్ ఆడబిడ్డల కోసం ఇవ్వాలని సెట్విన్ సంస్థ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, సెట్విన్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, లక్ష్మి ప్రసన్న, డివైఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడీ చిత్తడిగా మారుతున్న మల్లెల పాపయ కుంట మట్టిరోడు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక. అంతరాష్ట్ర రహదారికి దగ్గరగా ఉన్నటువంటి మల్లెల పాపయ్య కుంట మట్టిరోడు చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారుతుంది వాహనదారులు ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రాత్రి కురిసిన వర్షానికి. రోడ్ అంతా గుంతల మాయంతో వర్షం నీటితో నిండి వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అదేవిధంగా స్థానిక ఎస్సీ కాలనీ దగ్గర ఉన్నటువంటి రైల్వే ట్రాక్ అండర్ గ్రాన్డ్ బ్రిడ్జి కింద నీరు నిలువ ఉండి. టు వీలర్ పైన వెళ్లే ప్రయాణికులు అనీటిలోనే వాహనాలు ఆగిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున అధికారులు స్థానికులు గమనించి నీటి నిల్వ ఉండకుండా చూడాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లా ప్రయోజనాలు కాపాడుతా

### - పాలమూరుతో విడదీయరాని అనుబంధం
### - ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర మంత్రి డా॥ వాకిటి శ్రీహరి




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రయోజనాలు కాపాడుతాను అని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖా మంత్రి డా॥ వాకిటి శ్రీహరి అన్నారు. పాలమూరు జిల్లాతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి మహబూబ్‌నగర్‌కు వచ్చిన శ్రీహరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1990లలో చదువుకొనే రోజుల్లో సైకిల్ మీద తిరిగిన రోజులు ఇప్పటికీ అనుక్షణం నాకు గుర్తు వస్తూనే ఉంటాయి. నాకు మంత్రి పదవి రావాలని ముక్తా కంఠంతో మద్దతు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లందరికీ నా కృతజ్ఞతలు తెలియజేశారు. పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం మన జిల్లా చేసుకున్న అదృష్టం అని వడ్డించే వాడు మన వాడైతే మన విస్తరి ఎక్కడున్నా అన్నం వస్తుందన్నట్లు వడ్డించే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి మనవాడు కావడం మన అదృష్టం అని తెలిపారు. నాడు జెడ్పీటీసీగా ఈ జిల్లా ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేశాను, ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని వీడలేదు. అని గుర్తుచేశారు. ఏ వర్గానికి అంతా రా జ్యాధికారంలో వాటా ఉండాలి అని విశ్వసించే రాహుల్ గాంధీ సైద్ధాంతిక భావజా లం వల్లే నాకు మం త్రి పదవి లభించింది. ఈ దేశం లో అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేయడమే ధ్యేయంగా రాహుల్ గాంధీ అడుగులు వేస్తున్నారు. నాలాంటి సామాన్యున్నీ సైతం మంత్రి నీ చేసే ఘనత చరిత్ర ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సొంతం. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఉమ్మడి జిల్లా ప్రజల ప్రయోజనాల కోసమే పాటు పడుతా అని మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన రెండు ట్రిపుల్ ఐటీల్లో ఒక దాన్ని మన జిల్లాకు కేటాయించడం తోనే ఈ జిల్లా పట్ల ప్రేమ ఏంతో అర్థం అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలమంతా జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాము అని వాగ్దానం చేశారు.

## విద్యశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించనున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అదనపు గదుల భవనానికి శాసనసభ్యులు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా మన ఊరు మనబడి, సి.బి.ఎఫ్. నిధులు రూ. 80 లక్షల వ్యయంతో నిర్మించిన బాలుర ఉన్నత పాఠశాల అదనపు గదులను అదరపు కలెక్టర్‌లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్యతో కలిసి ప్రారంభోత్సవం చేసారు. శాసనసభ్యులు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు గదుల శంకుస్థాపన ప్రారంభో త్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కొత్తకోట పట్టణం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు కనీస మౌలిక వసతులు, తరగతి గదులు లేకున్నా ఏనాడు పట్టించుకోలేదని గుర్తు చేశారు. తానుఅధికారంలో లేనప్పుడు ఈ పాఠశాలను సందర్శించి, తాను శాసనసభ్యులుగా గెలిచిన వెంటనే ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులతో పాటు అదనపు గదుల నిర్మాణం చేపడతామని మాట ఇచ్చినట్లు వెల్లడించారు. ఆరోజు ఇచ్చిన మాటను సంవత్సర కాలంలోనే నిలబెట్టుకున్నందుకు గర్వపడుతున్నట్లు అన్నారు. రూ. 1.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బాలికల ఉన్నత పాఠశాల అదనపు గదులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో నిర్మించడం జరుగుతుందని, కేవలం 6-8 నెలల వ్యవధిలో నిర్మాణం పూర్తిచేసి ప్రారంభోత్సవం చేసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉపాధ్యాయుల నియామకం ఎన్నో సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. పాఠశాలకు పునఃప్రారంభం అయిన మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని 545 మార్కులతో మండలంలో రెండవ ర్యాంకు సాధించిన పదవ తరగతి విద్యార్థిని వైష్ణవిని శాసన సభ్యులు సన్మానం చేశారు. అనంతరం అక్కడే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 60 మంది రైతులకు సబ్సిడీ ద్వారా స్ప్రింక్లర్ లు అందజేశారు. అంతకుముందు కొత్తకోట మున్సిపాలిటీలోని దండు గడ్డ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందించాలి అనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని శాసన సభ్యులు ప్రారంభించారు. పిల్లలతో కలిసి ఎగ్ బిర్యానీ రుచి చూశారు. అదేవిధంగా బాల్య వివాహాలు అరికట్టాలనే సందేశంతో సంక్షేమ శాఖ ద్వారా రూపొందించిన గోడ పత్రికను అదనపు కలెక్టర్ తో కలిసి ఆవిష్కరణ చేశారు. అక్కడే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, డీఈఓ మహమ్మద్ అబ్దుల్ ఘని, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, ఉద్యానవన శాఖ అధికారి యం.ఎ అక్బర్, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, యం.ఈ.ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నిర్మలాదేవి వివేకానంద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

సాధికారత మిషన్ (బి ఆర్ ఏ సి ఎం - యూపీఎన్‌ఆర్‌ఎం) సభ్యులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు మరియు తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కలిసి అమ్రాబాద్, పదర మండలాల్లో అత్యంత పేదరికంతో బాధపడుతున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా, అమ్రాబాద్ మండలాల పరిధిలోని 15 గ్రామాల్లో చేపట్టిన అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్న 440 కుటుంబాల గుర్తింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో మంగళవారం సందర్శించి పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు, బంగ్లాదేశ్ ప్రపంచ అభివృద్ధి సంస్థ, పేదరిక నిర్మూలన సాధికారిత మిషన్ సభ్యులుమంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో నిరుపేద కుటుంబాల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. మల్లాపూర్ పెంట, చౌట్టిగూడెం పెంట మరియు అమ్రాబాద్ , పదరా మండలాల మహిళా సమైక్య సభ్యులతో స్మృతి శరణ్ గ్రామీణ అభివృద్ధి భారత మంత్రిత్వ శాఖ జైన్ జాయింట్ డైరెక్టర్ , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలంగాణ రాష్ట్ర గ్రామీణ నిరుపేద నిర్మూలన సంస్థ డైరెక్టర్ దివ్య దేవరాజన్, లతో కలిసి కేంద్ర ప్రభుత్వ అధికారులు, సంస్థ సభ్యులు మన్ననూరు రైతు వేదికలో సమావేశమయ్యారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజల అందేలా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గత ఆరు మాసాలుగా పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి అమ్రాబాద్, పదర మండలాల్లోని 15 గ్రామాల్లో సమైక్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో గుర్తించిన 440 అత్యంత పేదరికంతో జీవిస్తున్న ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, లేని పేదలకు వెంటనే మంజూరు చేయాలని, అధికారులే ప్రత్యేకంగా నమోదు ప్రక్రియను చేపట్టి వారికి వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం నుండి జిల్లాలో గుర్తించిన నిరుపేదలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి రానున్న రెండు సంవత్సరాల్లోనే వారి అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. నేడు పర్యటించిన మల్లాపూర్ పెంట, చౌట్టిగూడెం పెంటల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా డిఆర్డిఏ, జిల్లా పౌరసరఫరాల శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను సేకరించి నూతన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియను మీ సేవలో కూడా రెవిన్యూ , పౌరసరఫరాల అధికారులే నమోదు చేసి వెంటనే మంజూరు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు గూడెంలోని కుటుంబాల సభ్యులకు గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలపై ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతకుముందు మల్లయ్య పెంట, చౌట్టిగూడెంలను సందర్శించి అడవిలో జీవిస్తున్న చెంచుల జీవనస్థితిగతులు ఆర్థిక వనరులు, అడవిలో దొరికే ఉత్పత్తుల వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని రైతు వేదికలో అమ్రాబాద్, పదర మండలాల మహిళా సమైక్య సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ దివ్య దేవరాజన్, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లతో కలిసి కేంద్ర ప్రభుత్వం బృందం మహిళల జీవనోపాదులు, ఆర్థిక అంశాలపై సమావేశం నిర్వహించారు. చెంచుల అభ్యున్నతికి ప్రణాళికలు రూపొందించటం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారికి ఏ రకంగా ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందనేది సర్వే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెంచుల అవసరాలను గుర్తించటం, ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు, వివిధ అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిప్యూటీ సిఈఓ గోపాల్ నాయక్, అమ్రాబాద్ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రజిని, వివిధ శాఖల జిల్లా అధికారులు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కేశవ పూర్ గ్రామపంచాయతీ లోని ప్రాథమి కోన్నత పాఠశాలలో రాజు నాయక్ ట్రస్ట్ చంద్ చైర్మన్ కాత్రవ సరోజా చంద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పలకలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు రవి నాయక్ ,శ్రీశైలం మాట్లాడుతూ, పేద విద్యార్థుల కోసం రాజు నాయక్ ట్రస్టు ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప, ఉపాధ్యాయులు మాధవి, జానకి, రవిశంకర్ ,శ్రీహరి ,రాజశేఖర్ రెడ్డి ,ఆంజనేయులు ,రాధమ్మ అంగన్వాడి టీచర్లు వసంత, మాలిక పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలోనే ఆటపాటలతో విద్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారులకు ఆటపాటలతో విద్యను నేర్పిస్తారని తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షేక్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని 9వ వార్డులో ని బల్ రామ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ భాగ్యమ్మ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను పంపించాలని, అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో పాటు విద్యను అందిస్తారని వారు పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించిందని, చిన్నారులకు, గర్భిణీలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు, అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ఎగ్ బిర్యానీ అందిస్తుందన్నారు, చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు శేఖర్, అంగన్వాడి సూపర్వైజర్స్, టీచర్స్, ఆయమ్మలు, ఆశ వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## జన కులగణన గెజిట్ చారిత్రాత్మకం

### - కాంగ్రెస్ చేయని పని మోడీ చేస్తున్నారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా జన కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం తీసుకుని గెజిట్ విడుదల చేయడం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు వికారాబాద్ జిల్లా బిజెపి ఇంఛార్జి పగడాకుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటు న్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు.దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరు తుందన్నారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వపథకాలు, రిజర్వేషన్లు అభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందనీ అన్నారు.

## రాజపేట నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాజాపేట గ్రామం నందు గల నర్సరీని ఎంపీడీవో రాఘువ పరిశీలించారు. నర్సరీ నందు గల పెద్ద మొక్కలను అవెన్యూ ప్లాంటేషన్ కు వాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా స్మశాన వాటిక నందు కమ్యూనిటీ ప్లాంటేషన్ పనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘువేంద్ర క్షేత్ర సహాయకుడు నందకిషోర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణ పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

## - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి




**అచ్చంపేట మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలోని ఒక ప్రైవేట్ సమావేశ మందిరంలో క్షేత్ర సాయి సిబ్బందికి సీజనల్ వ్యాధుల నివారణ పై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.విస్వరాజ్యలక్ష్మి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డిఎమ్‌హెచ్ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది ఇంతకుముందు గత సంవత్సరం ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, నీళ్ల విరోచనాలు, జ్వరాలు నమోదైన గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో అంటు వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, మలేరియా , చికున్ గున్యా రాకుండాప్రతి శుక్రవారం పొడి దినం(డ్రై డే) పాటించాలని, దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు ఇనుప జాలీలను బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని, ఇంటి ఆవరణలో, పరిసరాలలో నీరు నిలవకుండా చేసుకోవాలని, పాత టైర్లు, పనికిరాని ప్లాస్టిక్ మరియు గాజు సీసాలు, డిస్పోజబుల్ కప్పులు, కొబ్బరి చిప్పలు తమ ఇంటి ఆవరణలో లేకుండా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలునిర్వహించాలని, మరియు అనుమానం ఉన్న వారి రక్త నమూనాలను టి–డయాగ్నొస్టిక్ హబ్‌కు ప్రతినిత్యం పంపాలనితెలియజేశారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని, ముఖ్యంగా పరిశుభ్రమైన త్రాగునీరు, చేతుల పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యం గురించి ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గాలి ద్వారా వ్యాపించే స్వైన్ ఫ్లూ, కోవిడ్– 19 నివారణ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జూన్ 16వ నుండి జులై 31 వ తారీకు వరకు నిర్వహించబోతున్న "నీళ్ల విరేచనాలను ఆపండి" కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల ఇంటికి వెళ్లి ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని, డయేరియా కలిగిన పిల్లలకు జింక్ మాత్రలు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ డాక్టర్ రవి కుమార్, పిహెచ్‌సి వైద్యాధికారులు, ఎ.ఎం. ఒ. ఆర్. శ్రీనివాసులు, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్ ఏపీవో రాజేష్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - పూర్వప్రాథమిక విద్యతో చిన్నారులకు మానసిక వికాసం - సిడిపివో దమయంతి

**లింగాల,మేజర్ న్యూస్:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే అంగన్వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రెండున్నర సంవత్సరాల పిల్లల మానసిక వికాసానికి దోహదపడే విధంగా అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని సిడిపివో దమయంతి అన్నారు.మంగళవారం అప్పాయి పల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పూర్వప్రాథమిక విద్య కీలకమని అన్నారు. ప్రైవేట్ ధీటుగా అంగన్వాడీలల్లో నాణ్యమైన విద్య అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెండున్నర ఏళ్ళు నిండిన చిన్నారులకు ఆకర్షించే విధంగా ఆడిస్తూ పాడిస్తూ అర్థమయ్యే రీతిలో జ్ఞానాన్ని పెంపొందించేందుకు కథలు చెప్పడం జరుగుతుందన్నారు. మేరుగైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారన్ని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులతో పాటు గర్భిణులు,బాలింతలకు న్యూట్రీషన్ ఫూడ్ అందిస్తున్నట్లు తెలిపారు.



పోషకాహార లోపాన్ని నివారణే లక్ష్యంగా పనిచేస్తున్న అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారి పై జాతీయ ఎస్టీ కమిషన్‌కు పిర్యాదు చేసిన శివ నాయక్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం పెద్దగూడెం తాండ కు చెందిన గిరిజన రైతులనుఫారెస్ట్ అధికారులు ఇబ్బందికి గురి చేస్తున్నందున వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయడం గురించి మంగళవారం బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదు సానుకూలంగా స్పందించి త్వరలోనే వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారిపై నోటీసులు పంపిస్తామని చెప్పడం జరిగిందని అని శివ నాయక్ చెప్పారు. గిరిజన రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు , వనపర్తి లోని అటవీ భూమికి ఆనుకొని దగ్గరలో ఉన్న గిరిజన రైతుల వ్యవసాయ భూమి దగ్గరికి గిరిజన రైతులను వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులపై దాడులకు దిగుతు ఇబ్బందులు పెడుతు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయన విచారణ వ్యక్తం చేశారు. గతంలో చాలా సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నందుకు గిరిజన రైతులకు ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు ఇంకా 58 మందికి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. అట్టి పోడు భూముల్లో కూడా గిరిజన రైతులకు రానివ్వకుండా ఫారెస్ట్ ఆఫీసర్ %గా% రాణి, రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి కలిసి దాదాపు 80 సంవత్సరాల నుండి గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న భూములపై గిరిజన రైతులను సాగు చేయకుండా ,,వెళ్ళనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అని గిరిజన మహిళలు అక్కడికి వెళ్తే కూడా వారిని బూతులు తిడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అని ఇట్టి విషయంపై 10/03/2025 నాడు వనపర్తి రూరల్ ఎస్సై మరియు డిఎస్పిలకు మరియు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు అని కావున గిరిజన రైతులపై బూతు మాటలు తిట్టిన ఫారెస్టర్ ఆఫీసర్ %జూ% రాణి పై మరియు రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి పై చర్యలు తీసుకొని ఎస్సి ఎస్సి అట్రాసిటీ కింద కేసు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకొని గిరిజన రైతులకు న్యాయం చేయగలరని శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ ను కోరినట్లు ఆయన తెలిపారు.

## పత్తి సాగు ముమ్మరం



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని రైతాంగం ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు తమ భూములను దుక్కులను దున్ని విత్తనాలు నాటుతున్నారు. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, ఆముదం పంటలు రైతులు సాగు చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వర్షాలు ముందుగా కురవడంతో ఖరీఫ్ సీజన్ మొదలైంది. బోరు బావుల కింద రైతుల ప్రస్తుతం పంటలు సాగు చేస్తున్నారు. మండలంలో ఈర్ల బండ, వెంకటాపురం, పాగుంట లో పత్తి సాగు అత్యధికంగా సాగు చేసినట్లు రైతులు తెలిపారు.

## అలరించిన చిరుతలు రామాయణం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** గ్రామ కళాకరుల ఆధ్వర్యంలో చిరుతల రామాయణ నాటకం అలరించిందని కేసరి కళావేదిక అద్యక్షులు తగిలి వెంకటపతి అన్నారు. తెలకపల్లి మండలంలోని బొప్పల్లి గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ పెద్దలు యువకుల సహాయ సహకారంతో బొప్పల్లి గ్రామ కళాకారులు మాస్టర్ పరశురాం మరియు లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన నాటకం ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు అదే గ్రామానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు కేసరి కళావేదిక అద్యక్షుడు తగిలి వెంకటపతి హాజరై మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సాంప్రదాయ కలలను కాపాడుటం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అని వివిధ నాటక సమాజాల ద్వారా సమాజంలో నీతి, న్యాయం, ధర్మాలను విరివిగా ప్రచారం చేశాయని, టీవీలు సామాజిక మాధ్యమాల కాలంలో కూడ ఇంకా గ్రామాలలో రామాయణం నాటకం ద్వారా ప్రజా కళలకు ఆధరణ తగ్గలేదని కళా సంస్కృతి ఉన్నదని, తెలుగు నాటకరంగం చాలా గొప్ప చరిత్రను కలిగి ఉందని నాటక కళలను కాపాడుకోవాలనీ పిలుపిచ్చారు. వారి సొంత గ్రామస్తులైన కళాకారులను గౌరవించి అభినందించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత : ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని వివిధ వార్డులకు చెందిన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి లబ్ధిదారులకు అందజేశారు. ముక్తియర్ చికిత్స నిమిత్తం 21,500 రూపాయలు కే.పరుశరాముడు కు చికిత్స నిమిత్తం 16,000 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్. చైర్మన్ ఎంఏ.సుభాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, పూడూర్ కృష్ణ, శ్రీనివాసులు, నాయకులు రాధాకృష్ణ రెడ్డి, ఫయాజ్, బంగి సుదర్శన్,గోవింద్, షాషా, ధర్మానాయుడు, రామాంజనేయులు, వీరేష్, పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న భూ సమస్యల దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉప్పునుంతల మండలం కంసానిపల్లీ గ్రామంలో మంగళవారం నాడు జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ పరశు నాయక్ గారికి భూ సమస్యలు పరిష్కరించాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాచర్ల రామస్వామి , నాయకులు కురుమయ్య, గ్రామ పెద్దలు కట్ట శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : విద్యార్థి సంఘాలు డిమాండ్



**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. హైదరబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (అర్.జే.డీ) విజయలక్ష్మి మంగళవారం గద్వాలకు విచ్చేసిన సందర్భంగా బీఆర్ఎస్వీ , యూఎస్ఎఫ్ఐ పీడీఎస్ యూ నడిగడ్డ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారం పుస్తకాల విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేరసారాలు నడుపుతున్నారన్నారు. పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద మరియు మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని, నిబంధనలు పాటించకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ విద్యా సంస్థలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని, పలుమార్లు జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకొని,వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల అధ్యక్షుడు మాజ్ మరియు యు.ఎస్.ఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, పీ.డీ.ఎస్.యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆకేపోగు రాజు, కుమార్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఐ ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కేఎల్ఐ ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళ వారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను రూపొందించి పోరాడాల ని సూచించారు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు, చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని రైతు భరోసా కూడా పూర్తిస్థాయిలో రైతులకు అందడం లేదన్నారు, పెండింగ్ లో ఉన్న కే ఎల్ ఐ కాల్వ పనులు పూర్తి చేసి ప్రతి పల్లెకు సాగు నిరంధించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరశు రాములు, సిపిఎం కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు యాదయ్య, సాయిలు, వెంకటయ్య, రైతు సంఘం మండల కన్వీనర్, పాల రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, మహిళా సంఘం నాయకురాలు గున్నమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లె జగన్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్పతి నాయక్ తదితరులు ఉన్నారు.

## వేగంగా అడ్మిషన్లు పొందుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెబ్బేర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకోవ డంతో పాటు ఉచిత విద్య, స్కాలర్షిప్స్, పుస్తకాలు, ఇతర సౌకర్యాలు పొందాల ని సూచిస్తూ,ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు ప్రతీ రోజు వివిధ గ్రామాల్లో, ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేస్తున్నారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాఖాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ, విద్యార్థుల అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శాఖాపూర్ పాఠశాలకు వెళ్లి జిహె చ్ఎం మల్లికార్జునుడు, ఆ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి, ఆ పాఠశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థుల వివరాలు, విద్యార్థుల టీసీల వివరాల గురిం చి వివరాలు తీసుకోవడం జరిగింది. ఆ పాఠశాలలో 11 మంది విద్యార్థులకు గాను, 8 మంది విద్యార్థులు పదవ తరగతిలో పాస్ కావడం జరిగింది. అందులో ఐదుగురు విద్యార్థులు తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ గ్రూపుల్లో చేరినట్లు కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, శాఖాపూర్ పాఠశాల విద్యార్థులు తమ కళాశాలలో చేరిన సందర్భంగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహె చ్ఎం మల్లికార్జునుడు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు కృతజ్ఞత భావంతో పూల బొకేలను ఉపాధ్యాయులకు ఇస్తూ, అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఇంటర్ విద్యను కాపాడడంలో, మా వంతు సహకా రం ఎల్లప్పుడూ ఉంటుందని అక్కడ ఉపాధ్యాయులు తెలిపారు. పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు, సి కృష్ణయ్య , ఇంగ్లీష్ లెక్చరర్ నవీన్ కుమార్, హిస్టరీ లెక్చరర్ ఈశ్వర్ పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చెయ్యాలి



అమరచింత, మేజర్‌న్యూస్:మండలంలో రైతులకు చాలామందికి రుణమాఫీ జరగాలేదని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమరచింత తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం భూ సమస్యలను ఎదుర్కొని అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన చెందారు. గత ప్రభుత్వంలో ధరణి వల్ల రైతాంగ సమస్యలు పరిష్కరించలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులలో రైతులకు న్యాయం చేస్తారని రైతులు కోటి ఆశలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో ఒకే రోజు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా రైతులు దరఖాస్తులు ఇచ్చుకోలేకపోయారని ఆయన విచారం వ్యక్తం చేశారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా రైతుల ఫిర్యాదులను తీసుకోవడానికి ఒక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 50% మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని, రుణమాఫీ కానీ రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఖాతాలలో డబ్బులను జమ చేయాలని, సన్నబడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించేటట్లు చర్యలు తీసుకోవాలని, కల్తీ ఎరువుల నియంత్రించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, అంజిరెడ్డి, రఘు, మోహన్, శంకర్, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్:** కొత్తకోటపట్టణంలో సర్వాంగ సుందరంగా తెలంగాణ రాష్ట్రం లోని ఎక్కడలేని విధంగా108అడుగుల అత్యంత ఎత్తైన అయ్యప్ప విగ్రహ ఏర్పాటుతో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి త్వర త్వరగా నిర్మాణ పనులు జరగటం చాలా సంతోషదాయకమని అన్నారు. మొదటి నుండి కూడా ఆలయ నిర్మాణ పనులలో ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుంటూ నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను సమకూరుస్తూ వస్తున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి అవసరానికి ఆసరాగా ఉండి త్వరితగతిన ఆలయం నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేస్తానని అన్ని విధాలా తమ సహకారం పూర్తిగా ఉంటుందని ఆలయ నిర్వాహకులకు తెలిపారు. అయ్యప్ప సేవాసమితి తరపున ఎమ్మెల్యే కి వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురుస్వామి శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి స్వాగతం పలికి నిర్మాణ పనులగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కమిటీ సభ్యులు బలిజ లింగేశ్వర్ , విశ్వనాథం గంగాధర్, వేముల సుధాకర్ రెడ్డి, సత్యం సాగర్, నాగరాల శివకుమార్ రెడ్డి , వేముల సంతోష్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , భీమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఐటిఐ కళాశాలలోని వివిధ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ జయమ్మ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రీషన్, ఫిట్టర్, కోపా ట్రేడ్, డ్రెస్ మేకింగ్, డ్రాఫ్ట్ మెన్, సోలార్ టెక్నీషియన్ ట్రేడ్స్ యందు మొదటి విడత భర్తీ కోసం పదవ తరగతి, 8వ తరగతి పాసైన 14 సంవత్సరాలు పైబడిన వారు దరఖాస్తు కు అర్హులని ప్రిన్సిపల్ జయమ్మ తెలిపారు. %ఇఇఱ.ఎవ్రీఅఐఉ.ఠ్రశిఐ.అఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 21వ తేదీ వరకు చివరి తేదీ అని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐదు సంవత్సరాల పిల్లలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ**




**పాలమూరు మేజర్‌న్యూస్:** అతిసార వ్యాధి నిరోధించేందుకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ అన్నారు. మంగళవారం ఎం సి హెచ్ సెంటర్లో ఏర్పాటు చేసిన అతి సార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చిన్నపిల్లల్లో నీళ్ల విరేచనాలు చాలా ప్రమాదకరమని మరణానికి దారిసే ప్రమాదం ఉందని, అతిసార వ్యాధిని తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింకు మాత్రలు ఈనెల 31 వరకు అందజేయాలని సూచించారు. శుభ్రత పాటించేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని, పరిసరాలతో పాటు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సురక్షితమైన త్రాగునీరు,ఆహారం తీసుకోవాలని తెలిపారు. అన్ని సెంటర్లలో ఓ ఆర్ ఎస్,జింక్ మాత్రలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ విద్య ప్రవీణ్ శ్యామ్ రెడ్డి ఆర్బిఎస్కె సిబ్బంది సుభాష్ చంద్ర ఎం సీ హెచ్ సెంటర్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

**- మండల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలి**
**- బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బిజెపి జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి నివాస ప్రాంగణంలో పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నవాబుపేట మండల కార్యకర్తలు ధైర్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో పార్టీకి పనిచేయాలని, ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా పార్టీ తోడుగా ఉంటుందని,కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,క్రింది స్థాయిలో ఉన్న బూత్ కమిటీల పనితీరు వల్ల దేశంలో దాదాపు 70శాతం భూభాగంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని,ప్రజా సంక్షేమ పాలన కార్యకర్తల పనితీరు వల్ల దేశంలో బిజెపి అధికారంలోకి రావడం జరిగిందని,ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని అంటూ నూతన మండల కమిటీని మండల ఉపాధ్యక్షులుగా రజిత,శ్రీనివాస్,రాజేష్ యాదవ్,యాదయ్య గౌడ్, విటల్, జనరల్ సెక్రెటరీలుగా కె.గణేష్ చారి, యు.మల్లేష్ యాదవ్, సెక్రెటరీలుగా రాఘవేంద్ర చారి, వీరణ, వరలక్ష్మీ వెంకటేష్, చిన్నయ్య, కోశాధికారిగా రాఘవేందర్‌లను ప్రకటించి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి,జిల్లా సెక్రెటరీ రమేష్ నవాబుపేట మండల బిజెపి ఇన్చార్జ్ శ్రీనివాస్ గౌడ్,బీజేవైఎం జిల్లా నాయకులు అర్జున్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు లోకిరేవు శ్రీనివాస్, యాదయ్య, మాజీ మండల అధ్యక్షులు రాజు, నాయకులు గోపాల్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రమేష్, శేఖర్, నరేందర్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులుకు రాచాల సన్మానం

**- గత 13 ఏళ్లుగా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇచ్చారని అభినందనలు**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు సాగర్‌ని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని బీసీసంక్షేమ శాఖ కార్యాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆంజనేయులు సాగర్ గత 13 ఏళ్లుగా బీసీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్నారని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకునే వ్యక్తిత్వం గలవారని, ఎంతో మంది పేద విద్యార్థులను చేరదీసి ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. ఎంతో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన ప్రమోషన్ పొంది సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని, ఇకపై జిల్లాలోని హాస్టల్ విద్యార్థులకు వసతి, భోజనం తదితర విషయాల్లో ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటాడన్న నమ్మకం తమకుందన్నారు. ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న పథకాల విషయంలో అవగాహన కల్పించి వారిఅభివృద్ధికి పాటుపడాలని కోరారు. బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు దివాకర్ గౌడ్, అరవింద్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలి : డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లంపల్లి చిన్నజత్రం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరీ మాట్లాడుతు న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్లు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చున్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ, పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కో కుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయ పరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. రైతు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈకార్యక్ర మంలో అధికారులు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థులకు బడ్జెట్ రిలీజ్ చేయాలి - కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్:** బెస్ట్ అవైలబుల్స్ విద్యార్థులకు బడ్జెట్ విడుదల చేసి, వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో శంకర్, సోషల్ వెల్ఫేర్ డీడీ సుదర్శన్‌కు కెవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, మీసాల కురుమయ్య ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం గత రెండేళ్ల నుండి బడ్జెట్ విడుదల చేయనందున బెస్ట్ అవైలబుల్ ప్రైవేట్ పాఠశాలల యజమానులు విద్యార్థులను పాఠశాలకు రానివ్వడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి బడ్జెట్ విడుదల చేయాలని, లేదంటే ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్, వ్యాకాస జిల్లా సంఘాల నాయకులు మనోహర్, కడియాల మోహన్,హనుమంతు, పకీరప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, మంజుల, నర్సింలు, రాజు, శివ లీల, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి సీఐటీయూ నాయకుల డిమాండ్ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ధోబి కార్మికులకు 8 నెలలుగా పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి.నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ధోబిలుగా పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలల నుండి వేతనాలు విడుదల చేయలేదని, బట్టలు వాష్ చేసినందుకుగాను ప్రతి విద్యార్థినికి 25 రూపాయలు చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుందని ఈ విధంగా ఇప్పటివరకు ఎనిమిది నెలలకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదన్నారు. బట్టలు ఉతకడానికి అవసరమైన సబ్బులను ప్రభుత్వం ఇవ్వదని, కార్మికులే తమ సొంత డబ్బులను ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇచ్చే అతి తక్కువ వేతనంలో కూడా కార్మికులు తమ ఆదాయాన్ని కోల్పోవల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రెసిడెన్షియల్ స్కూల్లో నీటి కొరత వల్ల ఊరికి దూరంగా నీటి వనరులు ఉన్న చోట బట్టలు తీసుకెళ్లి వాషింగ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత కష్టపడి పనిచేసినా కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. పనిచేస్తున్న ధోబిలకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు లేవన్నారు. ఇచ్చే అతి తక్కువ వేతనాలను సైతం నెలలు తరబడి పెండింగ్లో పెడితే కార్మికులు ఏ విధంగా జీవనం గడపాలని ప్రశ్నించారు. కావున పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి, ధోబిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి పాఠశాలల ఆవరణలోనే మంచినీటి వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకొని,కనీస వేతనం 26 వేలు నిర్ణయించి పాఠశాలలో ఒక విద్యార్థినికి 50 రూపాయలు కళాశాల విద్యార్థినికి 75 రూపాయలు చొప్పున పెంచి ఇవ్వాలని,దోబిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బట్టలు వాష్ చేయడానికి అవసరమైన సబ్బులు వాషింగ్ మిషన్లను ప్రభుత్వమే ఇవ్వాలని,పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి నేరుగా కార్మికుల ఖాతాలోనే వేతనాన్ని జమ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మికులు వీరేష్, పల్లవి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను తొలగించాలని రాస్తారోకో




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని చేనేత ఉత్పత్తుల కంపెనీ ప్రక్కన ఉన్న డంపింగ్ యార్డును తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేనేత కార్మికులు, టైలరింగ్ కార్మికులు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అమరచింత పట్టణ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్, చేనేత హ్యాండ్లూమ్ కంపెనీ ఎదురుగా రోడ్డుపై కార్మికులు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల దాకా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా అనేకసార్లు మాజీ ఎమ్మెల్యే కు, జిల్లా కలెక్టర్కు, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందని కార్మికులు విచారం వ్యక్తం చేశారు. చేనేత హ్యాండ్లూమ్ కంపెనీ ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డులో చెత్తను నిప్పుతో అంటించడం ద్వారా పొగకు, దుర్వాసనకు తట్టుకోలేకపోతున్నామని కార్మికులు విచారం వ్యక్తం చేశారు. అలాగే ఆ కంపెనీ దగ్గరలో ఇరుపక్కల చెత్తాచెదారం మున్సిపాలిటీ ద్వారా వేయడం ద్వారా కార్మికులకు అనేక రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందారు. చేనేత ఉత్పత్తుల కంపెనీ దగ్గర ఉన్న డంపింగ్ తొలగించేదాకా ఆందోళన విరమింపజేయమని కార్మికులు భీష్మించి కూర్చున్నారు. మరికల్, ఆత్మకూరు వెళ్లే ప్రధాన రహదారిలో కార్మికులు రాస్తారోకో చేయడం ద్వారా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆందోళన ప్రాంతానికి మున్సిపాలిటీ అధికారులు వెళ్లి కార్మికులకు నచ్చ చెప్పిన కార్మికులు ఆ అధికారుల మాటలను తోసిపిచ్చారు. అక్కడనే ఉన్న ఏఎస్ఐ జమీర్ కలగజేసుకొని కార్మికులకు ఆ ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డులను తొలగించేటట్లు పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు రాస్తారోకోని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఉత్పత్తుల కంపెనీ కార్మికులు పొబ్బతి అశోక్, మహేష్, పావని, మౌనిక, సుధాకర్, వసంత, మల్లేశ్వరి, శారద, సంధ్య, షాహిన్,ఆహిషా, రాధా, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసేది కమ్యూనిస్టులే

## సిపిఎం రాష్ట్ర నేత : పుట్ట ఆంజనేయులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ రాష్ట్ర నేత పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారం రోజు దామరగిద్ద మండల పరిధిలోని గడిమున్కని పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు హాజరైన సీపీఎం రాష్ట్ర నేత పుట్ట ఆంజనేయులు భారత కమ్యూనిస్టు ఉద్యమం -సిపిఎం విశిష్టత అంశంపై క్లాస్ బోధించారు. భారత స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు. కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు. అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు. 1920లో భారత దేశంలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. నేడు బూర్జువా భూస్వామి ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు .దేశ రక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఆధారపడి ఉందన్నారు. మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగం మార్చే కుట్రతో బిజెపి పనిచేస్తుందన్నారు. మతోన్మాదా కార్పొరేట్ విధానాలతో దేశ సార్వభౌమత్వానికి నష్టం కలిగిస్తున్నారన్నారు. జూన్ 17 ,18 ,19 తేదిలలో 3 రోజులపాటు పార్టీ ముఖ్య నాయకత్వానికి ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ ,అంజిలయ్య గౌడ్, బలరాం సీపీఎం జిల్లా నాయకులు జోషి మహేష్ కుమార్ గౌడ్ ,అశోక్ ,కాశప్ప,రామకృష్ణ, పవన్ ,అరుణ్, జి రాములు శివకుమార్ మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లకు రూ.154 కోట్లను తక్షణం విడుదల చేయాలి

## - గిరిజన విద్యార్థి సేవా సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవి రాథోడ్ డిమాండ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 26 వేల మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం దళిత,గిరిజన పేద పిల్లలు ప్రైవేటు స్కూళ్లలో ఉచితంగా చదివేందుకు గత 35 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ పథకం నిరాటంకంగా కొనసాగుతూవస్తుందని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందిన ప్రైవేట్ స్కూళ్లలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే ఫీజులతో ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ పథకానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆటంకాలు కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని ప్రకటించాయన్నారు. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్చలు జరిపి బకాయి పడ్డ 154 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోపే బడా కాంట్రాక్టర్లు,రాజకీయ నాయకులకు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బిల్లులను ఆగమేఘాల మీద చెల్లించిందన్నారు. కానీ పేద దళిత గిరిజన విద్యార్థులు చదువుతున్న ప్రైవేట్ స్కూళ్లకు చెల్లించాల్సిన ఫీజులను చెల్లించకపోవడం దళితులు గిరిజనుల పట్ల తీవ్ర వివక్ష పాటించడమేనన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ క్రమంగా నిర్వీర్యం చేసి పూర్తిగా రద్దు చేయాలని కుట్రలు చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు.



ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజులు చెల్లించకపోవడంతో స్కూళ్ల యాజమాన్యాలు ఆర్థిక భారం పడుతోందని విద్యార్థులను స్కూళ్లల్లోకి విద్యార్థులను రానీయకుండా కొత్త అడ్మిషన్లు సైతం నిరాకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం గత అనేక సంవత్సరాలుగా అమల్లో ఉండడం వలన వేలాదిమంది దళిత గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రవేట్ కార్పోరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందే స్థాయికి వెళ్లారని అన్నారు. రెండేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 180 ప్రైవేటు స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు 26 వేల మంది చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కు రూ.42 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. తక్కువ ఫీజులోనే చదువు, భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి కల్పి స్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణం 2023-24 మరియు 2025-26 విద్యాసంవత్సరానికి ప్రైవేటు స్కూళ్లకు చెల్లించాల్సిన రూ.154 కోట్లను చెల్లించాలని లేకపోతే దళిత గిరిజన సంఘాలు, విద్యార్థిసంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.

# కేంద్రం తెచ్చిన హిట్ అండ్ రన్ బి.ఎన్.ఎస్ సెక్షన్లను రద్దు చేయాలి

## - సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండల రాజు




**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ట్రాన్స్పోర్ట్ కార్మికులను కఠినంగా శిక్షించే హిట్ అండ్ రన్ బి ఎం ఎస్ 106(1)(2) సెక్షన్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రాజు మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులను కఠినంగా శిక్షించాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం చట్టాలను అమలు చేస్తూ డ్రైవర్స్ కు తీరని అన్యాయం చేశారని విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 106(1) (2) చట్టం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరగడానికి డ్రైవర్లే కారణమని భావించి డ్రైవర్ కటకంగా శిక్షించాలని ఆ చట్టాలను తెచ్చిందని తెలిపారు. ఆ సెక్షన్ల ద్వారా డ్రైవర్లకు 10 సంవత్సరాల జైలు శిక్ష, 7 లక్షల రూపాయలు ఫైన్ విధించే విధంగా సెక్షన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని కార్మికులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆ చట్టాలను వెంటనే రద్దుచేసి డ్రైవర్లకు న్యాయం చేసేటట్లు చట్టాలను రూపొందించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లపై పోలీసులు, సంబంధిత అధికారులు అనేక విధాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని మండల రాజు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు నిస్సార్, కోశాధికారి వెంకీ, ఆశి రెడ్డి, రాము, రమేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో మంత్రి శ్రీహరికి ఘన స్వాగతం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసారిగా మంగళవారం మహబూబ్ నగర్ కు విచ్చేసిన మంత్రిని ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఊరేగింపుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు మంత్రితో కలిసి వచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఫయాజ్, అవేజ్, అజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గస్తులైన సహచర మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రమండలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆకస్మిక స్నేహ మిత్ర మండలి సభ్యుడు ప్యారసాని వెంకట్ రాములు ఆకస్మిక మరణం పొందారు. ఆ కుటుంబం ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉండడంతో మంగళవారం స్నేహ మిత్ర మండలి సభ్యులు మిత్రులంతా కలిసి ఆయన భార్యకు 20 రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, సభ్యులు డి.మల్లేష్,గుత్తి రమేష్,శివకుమార్,సురేష్,వకీల్ ప్రశాంత్, గోపాల కృష్ణ పాల్గొని స్వర్గస్తులైన తమ మిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

## మహిళపై దాడి, కేసు నమోదు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో గత మూడు రోజుల కిందట మహిళపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ మండల పరిధిలోని కన్మనూరు గ్రామానికి చెందిన కలాలి మంజుల అనే మహిళ నిమ్మకాయలు వేసిందని అనుమానంతో దాడి చేసి తీవ్ర గాయాలు చేశారు. ఇట్టి విషయంపై మంజుల కుటుంబ సభ్యులు మరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం తీవ్ర గాయాలైన మంజుల ను నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బాధితులు తెలిపారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లు బాధ్యత కుటుంబం వివరించారు. ఈ విషయమై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ ఎస్సై రాము తెలిపారు.

## ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు మండలంలో విజయవంతంగా ముగిశాయని తాసిల్దార్ రాజా గణేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, రామస్వామి ,మనోజ్, గోవర్ధన్ గౌడ్ ,బాలయ్య గౌడ్, శివ గౌడ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసకు వ్యతిరేకంగా కట్టుదితమైన చర్యలు



**పాలమూరు మేజర్ న్యూస్:** వివాహానంతరం మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఎస్పీ డి.జానకి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్లో 498 –ఏ కింద నమోదు అయిన కేసు విచారణ అనంతరం మంగళవారం తీర్పు వెలువడిందని, నిందితుడు కావలి శ్రీనివాసులు కు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ. 2,000/– జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు.కేసు విచారణాధికారి గా సమర్థవంతంగా పనిచేసిన మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.సుజాతా, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ పి. శ్రీనివాస్లను అభినందించారు. జిల్లా ప్రజలు మహిళలపై జరుగుతున్న హింసను నిర్బంధించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ప్రకటనలో కోరారు.

## జడ్చర్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్పీ డీ.జానికి మంగళవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ముఖ్య మైన రికార్డులు, కేసుల నమోదు, విచారణ పురోగతి సెక్యూరిటీ ఏర్పాట్ల అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్‌ను కొనసాగించాలని, ప్రజలతో మానవీయంగా వ్యవహరించాలని,ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలని , పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారి 44 పై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, నిత్యంసరైన ట్రాఫిక్ కదలిక కొనసాగాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల్లో రెగ్యులర్ గా పెట్రోలింగ్ చేయాలని, బ్రేక్‌డౌన్ వాహనాలు, రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను వెంటనే తొలగించేంచాలని ఆదేశించారు.

## వాకిటికి ఘన స్వాగతం పలికిన ముదిరాజులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారి జిల్లాకు వచ్చిన వాకిటి శ్రీహరికి ముదిరాజులు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం పర్యటలో భాగంగా పాలమూరుకు వచ్చిన మంత్రి కి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలతో సత్కరించారు.అలాగే ఆర్ అండ్ బి అతిథి గృహంలో గజ మాలతో శాలువులతో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి కి ఎమ్మెల్యే లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి మధుసూదన్ రెడ్డి కి ముదిరాజుల ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మెట్టు కాడి ప్రభాకర్ ముదిరాజ్, ఎంపీ వెంకటేష్ ముదిరాజ్, తిమ్మాపురం నరసింహ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ అశోక్ ముదిరాజ్ , వందలాదిమంది పాల్గొని శ్రీహరిని సన్మానించడం జరిగింది.

## ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్నవారిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని అడ్డుకున్న వారిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లిలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గూల కేశవులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది,మంగళవారం ఉదయం ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా అదే గ్రామానికి చెందిన గూల గణేష్,కృష్ణయ్య,చెన్నకేశవులు అనే వ్యక్తులు మాస్థలంలో గుంతలు ఎందుకు తీసినావని బూతులు తిడుతుండగా,కేశవులు అన్న ఆంజనేయులు నచ్చ చెప్పడానికి ప్రయత్నించగా కోపోద్రిక్తులైన గూల గణేష్, కృష్ణయ్య, చెన్నకేశవులు అనే ముగ్గురు వ్యక్తులు,కేశవులు, ఆంజనేయులు, కేశవులు భార్య అలవేలు,ఆంజనేయులు భార్య లలితలపై దాడి చేశారని, గూల గణేష్ అనే వ్యక్తి ఆంజనేయులు తలపై కర్రతో బలంగా కొట్టగా గాయమై రక్తస్రావమైందని,కేశవులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ఘనంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా నర్సింగ్ సూపరింటెండెంట్, యూనియన్ సీనియర్ నాయకురాలు సునీత యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. టీజీఎంఇయు రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్, యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ వైద్య ఉద్యోగులు, కార్మికులు హక్కుల సాధనకై మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దశాబ్దాల తరబడి రాజీలేని పోరాటాలు చేస్తుందని, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సునీల్, నాయకులు వెంకటేష్, కోటేశ్వర్ రెడ్డి, భాస్కర్,కిషోర్, రాంప్రసాద్,వారి ప్రసాద్ రెడ్డి,స్వామి, నర్సింగ్ ఆఫీసర్స్ శ్రావణి,కళ్యాణి, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ నాయక్, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలన



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు వెంకటేశ్వర కాలనీలో కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మంగళవారం పరిశీలించారు. నాణ్యతతో కూడిన నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్,కాలనీవాసులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 13వ వార్డులోని లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్ కలిసి లబ్ధిదారులకు అందించారు. ముగ్గు వేసి లబ్ధిదారుల ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేటి నరసింహులు, సాయిరాం, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో జైనింక్స్ . కాలి సీట్లకు .విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఎస్సీ సంఘీక సంక్షేమ హాస్టల్లో 100కు పైగా విద్యార్థులకు జైనింగ్ అవకాశం ఉందని దేవరకద్ర మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో మరియు జిల్లా గ్రామాల నుండి ఎవరైనా ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన విద్యార్థులు జియినింగ్ అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ తృయ నందు తెలియజేశారు. అదేవిధంగా మరియు ట్యూషన్ ఉపాధ్యాయులు కూడా ముగ్గురు అవకాశం ఉందని వారు అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ ఇందిరానగర్ కాలనీకి చెందిన జుర్రు శ్రీశైలం కూతురు ప్రశాంతితో పాటు పలువురికి మంజూరైన సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు %ఎ% దుష్యంత్ రెడ్డి , బాద్మే శివకుమార్ , పట్టణ అధ్యక్షుడు మీనాజుద్దీన్ చేతుల మీదుగా ఈ చెక్కులను అంద చేసారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మగండ్ల వెంకటేష్ , మాజీ ఎంపిటిసి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరచింతకు మంత్రి వాకిటి శ్రీహరి రాక

**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేడు అమరచింత మండల కేంద్రానికి విచ్చేయుచున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మొట్టమొదటిసారిగా అమరచింతకు రానున్న మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా స్వాగతం పలికేందుగాను మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి టీపీసీసీ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి




**మద్దూర్, మేజర్ న్యూస్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల పరిధిలోని పల్లెర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పల్లెర్ల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల లో 27మంది విద్యార్థులు 6 వ తరగతి లో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,డిజిటల్ తరగతుల నిర్వహణ తో పాటు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోట్ బుక్కులు అందించడం జరుగుతుందని అన్నారు. కావున తల్లిదండ్రులు వ్యయ ప్రయాసలకు పోకుండా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కిష్టమ్మ, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని, ఇరు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా యం.డి. అక్బర్ బాషా నియమకం

### మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు యం.డి. ఖలీల్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు బీజేపీ జిల్లా కార్యాలయం లో జరిగిన ఒక సమావేశంలో ఖిల్లా ఘనపురం మండలం అగ్రారం గ్రామానికి చెందిన యం.డి. అక్బర్ బాషా ను బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు యం.డి. ఖలీల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అందర్నీ కలుపుకుపోతూ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన అక్బర్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకు స్వార్థం లేకుండా కులమతాలకు అతీతంగా రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపుమేరకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పార్టీ విస్తరణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కాటమోని కృష్ణ గౌడ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్,మరియు అగ్రారం గ్రామం నుండి మండల కమిటీ.

## 3 ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులు జమ

### జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మూడు ఎకరాల వరకు రైతులకు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. మంగళవారం రెండు నుంచి మూడు ఎకరాల వరకు 25,929 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, అందుకోసం 38.90 కోట్లు విడుదల చేశారని తెలిపారు. 16న జిల్లాలోని రెండు ఎకరాల వరకు 94,354 రైతుల ఖాతాలో 59.10 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేశామన్నారు ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికీ రైతు భరోసా నిధులు జమ చేస్తామని తెలిపారు.

## ఉర్దూ తో పాటు తెలుగు ని మొదటి భాషగా చేర్చాలి

### పిడి ఎస్ ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఏనుగొండ కేజీబీవీ లో కేవలము ఉర్దూ మొదటి భాషగా ఉండడం వలన తెలుగును మొదటి భాషగా ఎంచుకునే తెలుగు మీడియం విద్యార్థులు ప్రవేశం పొందడానికి నిరాకరిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో మంగళవారం సూపరిండెంట్ శంభు ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు.ఉర్దూ తో పాటు తెలుగు కూడా మొదటి భాషగా లేనందువలన పేద ,మధ్యతరగతి విద్యార్థులు ప్రవేశం తీసుకోవడం ఇష్టం లేక చదువుకు దూరం అవుతున్నారు.ఉర్దూ తో పాటు తెలుగుని కూడా మొదటి భాషగా ఆప్షన్ పెడితే తెలుగు మీడియం విద్యార్థులకు ప్రవేశం పొందడానికి అవకాశం లభిస్తుంది. ఉర్దూ తో పాటు హిందీ, తెలుగును మొదటి ఆప్షనల్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టి తెలుగు సబ్జెక్టుకు కూడా ఒక ఉపాధ్యాయురాలు ని నియమిస్తే తెలుగు మీడియం విద్యార్థులు ప్రవేశం పొందడానికి ముందుకు వస్తారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి తెలుగును మొదటి భాషగా ప్రవేశపెట్టి తెలుగు ఉపాధ్యాయులు నియమిస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకు మేలు జరుగుతుందని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాజేష్, బాలకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

## జాతీయ మాలల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కు ఘన సన్మానం - గ్యాంగ్ హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో టీం తెలంగాణ ఎంప్లాయిస్ మరియు అసోసియేషన్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతుకు ఘనంగా సన్మానించడం జరిగింది. మాల జాతికి ఎన్నో సేవలు చేస్తున్న సందర్భంగా అదేవిధంగా మాలల సింహగర్జన బహిరంగ సభను ఎంతో విజయవంతంగా కృషి చేసినందుకు టీం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ ఈడి సర్వయ్య మరియు మంత్రి వివేకు ప్రత్యేక సలహాదారుడు సర్వయ్య చేతుల మీదుగా శాలవా పుష్పమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పార్థసారథి ఎంపీడీవో కృష్ణయ్య రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ధూమర్ల నిరంజన్ జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ ఆంజనేయులు కృష్ణ జిహెచ్ఎం కాళిదాసు జిహెచ్ఎంసి సురేందర్ సబ్ రిజిస్టర్ ఇతర టీచర్లు లెక్చరర్లు పాల్గొన్నారు.జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు మాట్లాడుతూ మీరు సన్మానించినందుకు మీకందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముందు ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలు మీరు చేయాలన్నారు అంతే కాకుండా మహబూబ్ నగర్ జిల్లాలో 450 మార్కులు వచ్చిన మాల విద్యార్థులకు విద్యార్థినీలకు ప్రతిభా పురస్కారాలు అందించినారు.ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటే మన పిల్లలు పోటీగా చదువుతారన్నారు.

## రెవెన్యూ సదస్సు 43దరఖాస్తులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు మండల పరిధిలోని పలు గ్రామాలలో కొనసాగుతున్నాయి.మంగళవారం పోమాల,కూచూర్ గ్రామాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చిందని,పోమాల గ్రామంలో28,కూచూర్ గ్రామంలో 15దరఖాస్తులు వచ్చినట్లు మండల తహసిల్దార్ బాకారము శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి సువర్ణ,ఆర్ఐలు రామాంజనేయులు,గాయత్రి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి,నాయకులు తిమ్మాయపల్లి మాజీ సర్పంచ్ యాదమ్మరాములు,రమేష్ గౌడ్,మహేష్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా కొనసాగుతున్న వరద ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ నుంచి 20వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. విద్యుత్ ఉత్పత్తి కోసం 20.763 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోతల పథకానికి 1500 క్యూసెక్కుల నీటిని మరియు కోయిల్ సాగర్ లిఫ్ట్ కోసం 315 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 67 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నది. 22,645 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,010 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

### కిడ్నీ రోగులు ఉచిత డయాలసిస్ సేవలు వినియోగించుకోవాలి

**- ఆస్పత్రి సూపరిండెంట్ ఆర్. రఘు**



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలకు ఈ ప్రాంత రోగులు ఖాళీగా ఉన్న 10 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు వినియోగించు కోవాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్. రఘు తెలిపారు. ఈప్రభుత్వ సాధరణ ఆస్పత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఈ ప్రాంతంలోని కిడ్నీ సంబంధిత రోగులకు డయాలసిస్ సేవలు ప్రస్తుతం 46 మంది వినియోగించుకుంటున్నారని, ఉదయం 7 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వారికి సేవలు మూడు విడుతల లో డయాలసిస్ ఆరోగ్య సేవలు చేస్తున్నట్లు తెలిపారు.ఇంకా ఖాళీగా ఉన్న పదిమంది రోగులకు సేవలు అందించుటకు అవకాశం ఉందని అన్నారు. హెపటైటిస్ సి పాజిటివ్ ఉన్న రోగులు కూడా సంప్రదించవచ్చని ఆయన సూచించారు.ఈ ప్రాంతం వారు డయాలసిస్ ఆరోగ్య సేవల కొరకు నేరుగా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో అన్ని రకాల రిపోర్టులు,ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు లతో సంప్రదించాలని, లేదా డయాలసిస్ ఇంచార్జ్ పి. వినోద్ కుమార్ 8185808145, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి 9014932408 నెంబర్ లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## 18 న జాబ్ మేళా

**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈనెల 18వ తేదీన జిల్లా ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.రాఘవేందర్ సింగ్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్/ఫెయిల్ ఆ పైన చదివిన 18 నుంచి 30 ఏళ్లలోపు నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు

### ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో 19న (గురువారం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ నందు రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రవీంద్రబాబు తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాల నుండి 9 సంవత్సరాల మధ్య వయసు కలిగినటువంటి బాలబాలికలకు ఎంపికలు నిర్వహించబడును. రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూల్ కొరకు తొమ్మిది క్రీడా అంశాలలో పోటీలు నిర్వహించి క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని బాలురు 20 మంది బాలికలు, 20 మంది జిల్లా స్థాయికి ఎంపిక చేయబడును. క్రీడలలో ఆసక్తి ఉన్నటువంటి నాలుగవ తరగతి చదువుతున్న బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్రీడాపాఠశాల ఎంపికకు ఈ క్రింది అంశాలలో పాల్గొనవలసి ఉంటుంది. 1)ఎత్తు, 2) బరువు 3),30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ ,4) 6 ఇన్ టు టెన్ మీటర్స్ షటిల్ రన్ 5), ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6) స్టాండింగ్ బ్రాడ్జం 7), వర్టికల్ జంప్ 8),మెడిసిన్ బాల్ తో 9), 800 మీటర్స్ రన్ పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది అని ఎంఈఓ తెలియజేశారు.

## గుర్తింపు లేని కాలేజీలను రద్దు చేయాలి- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గుర్తింపు లేని కాలేజీలను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నోడల్ అధికారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ మాట్లాడుతూ ఈ జిల్లాలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ కళాశాలలు నడుపుతున్నారని ,ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా విద్యార్థుల దగ్గర వేల రూపాయలు అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా కాలేజీలు నడుపుతున్నారని ఆరోపించారు అచ్చంపేట కొల్లాపూర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న కాలేజీలను తక్షణమే విజిట్ చేసి యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, వినయ్ ,చందు ,కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే దిశలో అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి భూభా రతిపై తహసీల్దార్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దామర గిద్ద, నారాయణపేటలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. పిఓపి కేసులు ఎన్ని వచ్చా యని అసైన్డ్ కేసులు ఎన్ని వచ్చాయని అడిగారు. రెండు రోజులలో ప్రోగ్రెస్ చూపించా లని కలెక్టర్ తెలిపారు. నర్వ మండలంలో వచ్చిన దరఖా స్తులను అడిగి తెలుసుకు న్నారు. వాటికి సంబంధించిన నోటీసులను అందరికీ పంపా లన్నారు. కోస్గిలో వచ్చిన దరఖాస్తులు దాదాపు పూర్తి చేశామన్నరు తహసీల్దార్. గుండు మాల్ లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని తెలపగా 149 వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తపల్లిలో 11 గ్రామాలు ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు. పెండింగ్ న్యూట్రి షన్స్ ఎన్ని కేసులు ఉన్నాయ ని ల్యాండ్ ఆక్టివిజేషన్ తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఊట్కూర్ లో ఎన్ని కేసులు వచ్చాయని అడగగా క్యాంపులు పూర్తి చేశామని తాసిల్దార్ తెలిపా రు. ఈనెల 20 వరకు దరఖా స్తు తీసుకోవాలని తాసిల్దార్ తెలిపారు. కృష్ణ లో 153 దరఖాస్తు లు ఉన్నాయని తెలిపారు మాగనూర్ మరి కల్లో ఎన్ని కేసులు అయ్యా యని అడిగారు. మాగనూరు లో 20 గ్రామాలు ఉన్నాయని గ్రామాల వారిగా దరఖాస్తుల ను తీసుకుంటామని తాసిల్దా ర్ తెలిపారు. మిస్సింగ్ సర్వే నంబర్, కోర్టు కేసులు నేమ్ కరెక్షన్ ఓ ఆర్ సి ఫీల్డ్ వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ తాసిల్దారులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రలో భూభారతి సమీక్ష సమావేశం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా నేడు. అనగా 18.6.2025 నాడు దేవరకద్ర గ్రామానికి సంబంధించి భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగు తుంది.అని. మండల స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య ఎంపిడిఓ శ్రీనివాసులు. తెలిపారు. కావున రైతులు తమ భూములకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే ఇట్టి భూభారతి రెవెన్యూ సదస్సులో మీరు దరఖాస్తు చేసుకోగలరు.అని వారు అన్నారు. స్థలం. దేవరకద్ర ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర, పాత ఎంపీడీవో. ఆఫీస్. ఎదురుగా. నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## అంగన్వాడీలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలి

**- ఐడీఓసీ కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్**

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు సురక్షితంగా ఉండే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సురక్షిత వాతావరణం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ కేంద్రాలు, బాల్యవివాహాలు,లైంగిక వేధింపులు,భరోసా కేంద్రాల కార్యకలాపాలు,సామ్-మామ్ కార్యక్రమం, మౌలిక సదుపాయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో, పూర్తిగా సురక్షితంగా ఉండాలన్నారు. స్వంత భవనమా, అద్దె భవనమా అన్న తేడా లేకుండా,నిర్మాణ లోపాలు,పగుళ్లు,ప్రమాదకరమైన పరిస్థితులు లేకుండా అవసరమైన మరమతు పనులు చేపట్టాలన్నారు. పరిశుభ్రత అనుకూల వాతావరణంలో ఉండేలా చూడాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో త్రాగునీరు, సరైన విద్యుత్ సరఫరా, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడి సెంటర్లలో చిన్నారుల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, వాటి కోసం గ్రామాల్లో అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలన్నారు. తక్కువ స్థాయి మరమ్మతులకు కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గద్వాల జిల్లాలో బాల్యవివాహాల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, బేటీ బచావో %-% బేటీ పడావో’ వంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. బాల్యవివాహాల నివారణకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు గ్రామాల్లో చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, బాల్యవివాహం దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.పనిచేసే స్థలాల్లో లైంగిక వేధింపుల నివారణ కమిటీ ఎప్పటికప్పుడు క్రియాశీలంగా ఉండాలని అన్నారు. సామ్-మామ్ సంబంధిత విషయాల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించి, గుర్తించి నివేదికను సమర్పించాలని అధికారులు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను నూరు శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. అధికారులలు పిల్లల హాజరుశాతాన్ని మెరుగుపరచాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం,చిన్నపిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పని పట్ల పూర్తి ఆసక్తి, బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని చాలా అంగన్వాడీ కేంద్రాల్లో శుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు,మరుగుదొడ్లు నిర్మించి, విద్యుత్ సౌకర్యం అందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.బాల్య వివాహాలను అడ్డుకునే విషయంలో మంచి పురోగతి సాధించామని అన్నారు.త్వరలో అన్ని అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీడీపీఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ రీ-వెరిఫికేషన్ ను నిర్వహించారు. గ్రామంలో మొత్తం 30 మందికి ఇండ్లు మంజూరవగా,అందులో 11 మంది అర్హతపై అనుమానం వ్యక్తమైందని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి, తిరిగి తనిఖీ నిర్వహించి,వారంతా అర్హులని నిర్ధారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహాలు లేని నిరుపేదలకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు అర్హులకు మాత్రమే గృహాలు మంజూరయ్యేలా అధికారులు గ్రామాలలో ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా అర్హులకే దక్కాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విడతలవారీగా 5లక్షల రూపాయల నిధులను అందిస్తోందని, లబ్ధిదారులు పనులను ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలని సూచించారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు నాణ్యతతో, తక్కువ వ్యయంతో పూర్తి చేయాలని, లబ్ధిదారులకు సరళమైన డిజైన్ లో నిర్మించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ,నిర్మాణ దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు వేగంగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీ.డి కాశీనాథ్,ఎ.ఈ ప్రకాష్,ఇంచార్జ్ ఎంపీడీఓ చంద్రకళ,పంచాయత్ సెక్రటరీ గీతా మాధురి,సంబంధిత అధికారులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బస్టాండ్‌లో దొంగతనాలు నిర్మూలించేందుకు పోలీసులు ఫింగర్‌డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోలీసు కానిస్టేబుల్‌లు గోపాల్, సంతోష్ తెలిపారు. మంగళవారం నారాయణపేట బస్టాండ్‌లో, ప్రధాన చౌరస్తా లలో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమా చారం ఇవ్వాలని తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించడానికి భూభారతి డిప్యూటీ తాసిల్దార్ మురళి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న భూ సమస్యలు ఉన్న రైతులు భారతి ద్వారా రైతు సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటీ తాసిల్దార్ మురళీ తెలిపారు. మండలంలో ఉన్న అంకిల్లా గ్రామపంచాయతీ లోని భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించారు . భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి రెవిన్యూ అధికారులు భూ అర్జీలను స్వీకరించారు, మండలంలో ఉన్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులకు సహకరించారని ఆయన తెలియజేశారు. ప్రజా ప్రతినిధులకు రైతులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని డిప్యూటీ తాసిల్దార్ మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట... అంగన్వాడీ బాట

## - అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి భోజనం చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని దండు గడ్డ కాలనీలోని అంగన్వాడి కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట- అంగన్‌వాడీ బాట, ఎగ్ బిర్యానీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లా డుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ప్రోటీన్ తో



కూడిన పౌష్టికాహారం అందించేందుకు వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ ఇచ్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు, ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమం లోమదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్, కొత్తకోట మండల అధ్యక్షులు బీచుపల్లి, సాయిలు యాదవ్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవేశాల కొరకు దరఖాస్తులు

## - అంధుల ఆశ్రమ పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ రాములు

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** 2025-26 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారిక శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల/కళాశాల, మహబూబ్‌నగర్‌నందు 1వ తరగతి నుండి ఇంటర్ వరకు అంధులైన విద్యార్థిని విద్యార్థుల ప్రవేశాల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల- కళాశాల ప్రిన్సిపల్ రాములు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకునే అంధులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత వసతి, భోజనం మరియు 4 జతల బట్టలు, అందజేస్తుందని, అవసరమైన ఇతర అన్ని వసతులు ఉచితంగా కల్పించబడుతుందని ఆయన తెలిపారు. ఇందుకు గాను 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగి 40 శాతం అంధత్వం సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లకు గాను ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల- కళాశాల ప్రిన్సిపల్, పిల్లలమర్రి రోడ్డు, మహబూబ్ నగర్ నందు స్వయంగా గాని లేదా ఫోన్ నెంబర్ 9618243794 ద్వారా సంప్రదించాలని కోరారు.

# అంగన్ వాడిల్లో అనుకరణ ద్వారా విద్యాబోధన

## - జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి జరీనా బేగం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అంగన్ వాడి కేంద్రాల్లో ఆట, పాటలు, అనుకరణ ద్వారా పిల్లలకు విద్యాబోధన చేస్తారని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం అన్నారు. జిల్లా కేంద్రం క్రిస్టియన్ కాలనీలో గల కమ్యూనిటీహాల్ లో మంగళవారం అమ్మ మాట- అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీడబ్ల్యూఓ జరీనా భాగం మాట్లాడుతూ ,అమ్మ వడి తర్వాత మలి బడి అంగన్ వాడి కేంద్రాలు అని అన్నారు. పిల్లలు ఐదేళ్లు నిండిన తర్వాత బడికి చేరే లోపు అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. పిల్లలు కోరుకునే విధంగా సంభాషణ, ఆట, పాటలతో విద్యాబోధన చేస్తారని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని, త్వరలో ప్రభుత్వం నుంచి యూనిఫామ్ లు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక, సూపర్ వైజర్ వలీమ్ సుల్తానా, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సిబి శ్రీ పూజిత, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమ మే మా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన 236 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్‌లను అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం %-% పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామంటూ పేదలను మోసం చేసిందని విమర్శించారు. ఊర్కొండ మండలానికి ఇప్పటివరకు 15 కోట్ల రూపాయల విలువైన బీటీ రోడ్ల పనులకు నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే మండలానికి ఇంటిగ్రేటెడ్ భవనం మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, పర్వత రెడ్డి, సత్యం రెడ్డి ఆదినారాయణ, మనోహర్ రెడ్డి, వహీద్, ఆరిఫ్ కంఠం విజయుడు, తహశీల్దార్ యూసుఫ్ అలీ ఎంపీడీవో కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# కూరగాయల సాగు.. భలే బాగు : కలెక్టర్ సిక్తా పట్నాయక్







**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రైతులు కూరగాయల పంట సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ దామరగిద్ద మండలంలోని మద్దెల్ బీడ్ గ్రామ పంచాయతీ శివారులో శంకర్ అనే రైతు తన పొలం లో తీగపందిరి పంట అయిన కాకర కాయ, సోర, టమోటా పంటను పరిశీలించారు. రైతులకు ఇంకా మెరుగైన పంటలకు ప్రభుత్వం తరపునుండి హాని బాక్స్ లపై అవగాహన కల్పించి రైతులకు హాని బాక్స్ లను అందిస్తామని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా గత్ప గ్రామం లో నిర్వహిస్తున్న భూ భారతి రైతు సదస్సు కేంద్రాన్ని సందర్శించారు. ఈ గ్రామం లో నిర్వహించిన సదస్సులో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటి వివరాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఫిర్యాదులు అందయి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నోటిస్ ఇవ్వాలని, నోటిస్ కు 7 రోజుల సమయం ఉంటుంది. కాబట్టి పరిశీలించి పరుష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరు అయినవి అందులో గ్రౌండింగ్ ఎంత అయిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దామర గిద్ద కేజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు తక్కువగా ఉండటం తో పాఠశాల ప్రారంభం అయి గత నాలుగు రోజులు అవుతున్న నేటికీ విద్యార్థులు రాకపోవడం తో విద్యార్థుల తల్లి దండ్రులకు ఫోన్ చేయాలని సూచించారు. రెండు రోజులలో అందరు విద్యార్థులు వచ్చేటట్లు చూడాలన్నారు. కానుకుర్తి, పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న 9 వ సంవత్సర ఇంటర్నెషనల్ యోగ డే సందర్భంగా పాఠశాల లో ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలిం చారు. ఈనెల 21 వ తేది నాడు యోగ డే సందర్భంగా విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులు లతో పాఠశాల వసతుల పై ఆరా తీశారు.కలెక్టర్ వెంబడి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్‌ను మరియు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దోర్నాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా అక్కడ ఉన్న రికార్డులను పరిశీలించడం మరియు విద్యార్థుల హాజరును చూడడం జరిగింది. అలాగే మండలంలోని పాఠశాలలోని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల సమయానికి హాజరుకావాలని మరియు ప్రార్థనకు కచ్చితంగా హాజరుకావాలని ఈ సందర్భంగా ఎంఈఓ సూచించడం జరిగింది. సందర్శనలో భాగంగా అంగన్వాడి సెంటర్ నుండి పిల్లలు ఒకటో తరగతికి ఎంతమంది వచ్చారు మరియు ఐదో తరగతి నుండి ఆరో తరగతికి ఎంతమంది వెళ్లారు అనే విషయాలను మరియు ప్రతి ఒక్క రిజిస్టర్ను అప్డేట్‌గా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజనాన్ని పగడ్బందీగా అమలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించడం జరిగింది. పక్కనే ఉన్న అంగన్వాడి సెంటర్‌ను కూడా సందర్శించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350